**SM15-2-4-TE**

# మేధోశక్తి రూపొందించబడిన దనుటలోని తర్కము - కార్యక్రమం 4

**అనౌన్సర్:** ఈ రోజు జాన్ యాంకర్ బర్గ్ షో లో, మనము ఎక్కడి నుండి వచ్చా ఇక్కడి కెల వచ్చాం? మనల్ని ఈ లోకంలోకి ఏది తెచ్చింది?అనేక హైస్కులోను, కాలేజీలోను చార్లెస్ డార్విన్ యొక్క పరిణామ సిద్ధాంతం, ఒక సిద్ధాంతంగా కాక దృవీకరించ బడిన సైన్సు సత్యంగా భోధించ బడుతున్నది. ఐతే ఈనాడు పలువురు ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు అనేక కారణాలను బట్టి చార్లెస్ డార్విన్ పరిణామ సిద్దాంతాన్ని తిరస్కరిస్తున్నారు. వాటిల్లో ముఖ్యమైన కారణంగా సంక్లిష్టంగా , పూర్తిగా ఏర్పడిన రూపాలను సంతరించుకున్న జంతువులు, వాటికి ముందు కాలంలో ఎలాంటి జంతువులు లేనప్పటికికేంబ్రియన్ విస్ఫొటనం లో ఒక్కసారిగా లోకం లోకి వచ్చినట్లు చెపుతున్నారు. ప్రాణుల జీవిత చరిత్రలో శక్తివంతం, జ్ఞాన యుక్తమైన రూపకల్పన ఉన్నదని ఈ శాస్త్రజ్ఞులలో కొందరు, ఎందుకు తిరిగులేని సత్యం నమ్ముతున్నారు?

**అనౌన్సర్:** ఈనాటి మన అతిధి, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఫిలాసఫి ఆఫ్ సైన్సులో ph.D పట్టా సంపాదించిన Dr. Stephen Meyer ఈయన *Darwin's Doubt*.( డార్విన్ సందేహం) అనే పుస్తక రచయిత మా ప్రోగ్రాంలో కలుసుకోండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. నా పేరు John Ankerberg మారు మాతో కలిసినందుకు సంతోషిస్తున్నాం. నేటి మన అంశం, ఈనాడు శాస్త్రజ్ఞులలో పలువురు, మనమందరం, హైస్కూళ్ళలో, కాలేజీల్లో నేర్చుకున్న, ఆధారిత పార్య సిద్దాంతం, నియో డార్వినిజం అనబడే డార్విన్

జీవపరిణామ సిద్ధంతాన్ని ఎందుకు తిరస్కరిస్తున్నా రు. సమకాలిక జీవపరిణామ సిద్ధాంతంలో సమస్యలు ఎప్పుడు మొదలయ్యేలు? సరే తరువాత వచ్చే అనేక వారాలలో, జీవపరిణామ  సిద్ధంతాన్ని గురించి మనం దృక్పథంలో పరిశీలించబోతున్నాము. దానిచుట్టూ ఉన్న సైన్సు పరమైన సమస్యలను గురించి  శాస్త్రజ్ఞుడు, వేదాంతి,  Dr. Stephen Meyer చర్చిస్తారు. Dr. Meyer మీరు వచ్చి నందుకు చాలా సంతోషం.. ఇది మీరు వ్రాసిన చక్కని పుస్తకం. *Darwin's Doubt*. చెప్పండి, పుస్తకం లోని ముఖ్యాంశమేమిటి?

Dr. Meyer, మీరు ఇక్కడికి వచ్చినందుకు చాలా సంతోషం. మీరు ఈ చక్కని Darwin Doubt పుస్తకాన్ని రాశారు చెప్పండి. ఈ పుస్తకంలోని ప్రధాన అంశమేమిటి?

**డా. స్టీఫెన్ మేయర్**:  చూడండి. ఈ పుస్తకంలో డార్వినుకు తన సొంత సిదాంతాన్ని గురించి ఏర్పడిన అనుమానాన్ని గురించి చర్చించాను. కేంబ్రియను విషాటనమని చెప్పబడిన ఒక సంఘటన విషయంలో అతడికి ఒక అనుమానం వచ్చింది. మన మునుపటి ఎపిసోడులలో కూడా దీన్ని గురించి చర్చించాము. అంతేకాక కేంబ్రియను విస్ఫోటనమనే ఈ సంఘటనలో, జీవుల చరిత్రలో మొదటి సంక్లిష్ట జంతువుల రూపాలు తటాలున ఒక్కసారిగా శిలాజాల రికార్డులలో కనిపించాయి. తాను జీవుల చరిత్రను గురించి వ్రాసిన అంశాల్ని ఇది సవాలు చేస్తున్నదని డార్వీను గుర్తించాడు. ఎందుకంటే జీవులు సంక్లిష్టమైన జీవులు, అనేక వేళా సంవత్సరాల కాలంలో క్రమక్రమంగా అభివృద్ధి చెంది పైకి ఎదుగుతాయని అతడనుకునేవాడు. దానికి బదులుగా ఈ ప్రధాన జంతువుల శిలాజాలు తటాలున రాతి పొరలలో కనిపించాయి.

పుస్తకంలో నేను రెండు మర్మాల్ని గురించి చెప్పాను. మొదటి మార్మం, కనబడకుండా పోయిన పురాతన శిలాజాలకు సంభందించిన మర్మం- క్రమక్రమంగా వచ్చిన మార్పును రూపించేందుకు ఈ పురాతన శిలాజాలు తప్పక కనపడాలని డార్వీను తలచాడు ఐతే, ఇవే పరిశోధనలో కనపడలేదు. ఆ తర్వాత మరొక లోతైన మర్మం

గురించి చెప్పాను. జీవపరిణామ విధానం ఈ జంతువులను ఎలా నిర్మించినదనే అంశమే దీనిలోని మర్మం. ఆ మర్మం, చాలా తీరమైనదిగా మారినదనే సంగతిని నేను వివరంగా చెప్పాను. ఎందుకంటే, సమాచారపు ప్రాధ్యాన్యతను గురించి మనం తెలుసుకున్న సంగతులన్ని కొత్త జంతువుల్ని నిర్మించడంలో, ముఖ్యంగా ఈ సంగతులన్ని తీవ్రతను సంతరించు కున్నాయి.

కనుక ఈ పుస్తకంలో ఒక చక్కని వాదంతో పాటు ఒక కథ కూడా ఉన్నది. దీనిలోని వాదం ఏమనగా, జ్ఞానయుక్తమైన రూప కల్పనా సిద్ధాంతం, ప్రస్తుతం ఉన్న జీవపరిణామ సిద్ధాంతాలు, నమూనాలన్నిటి కంటే, ఉత్తమ మైన వివరణను ఈ కేంబ్రియను జంతువుల నిర్మాణ విషయంలో అందజేస్తున్నదనే ఈ పుస్తకం మనకు గట్టిగా చెబుతున్న వాదం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఊ. ఈ పుస్తకం ఈనాడు ప్రజలలో గొప్ప తుఫానును లేవదీసిందని నేను చెప్పగలను. శాస్త్రజ్ఞులు దీనిని గురించి ఎలా స్పందించారో వివరించండి.

**డా. స్టీఫెన్ మేయర్**: చూడండి నిజానికి వాడుకొని సార్లు వినోదంగా స్పందించారు. ఎందుకంటే, నా పాస్తకం విడుదలవడానికి ఒకటిన్నర నెలలకు ముందు దీన్ని గురించి మరొక పుస్తకం వచ్చింది. చికాగో యూనివర్సిటీలోని జీవ పరిణామ శాస్త్రజ్ఞుడు jerry Coyne ఆ పుస్తకానికి రచయిత. శిశువైన యేసుక్రీస్తు Phyla జంతువును సృష్టించాడని నేను రాసినట్లు అతడు చెప్పాడు. నేను ఎన్నడూ ఆ విధంగా వ్రాయలేదు. నా పుస్తకం అంగడి వీధిలోకి అమ్మకానికి వచ్చిన మొదటి రోజు ఉదయాన్నే మరొకరు దీన్ని గురించి వ్రాసిన వ్యాసం విడుదలయ్యింది. 9400 పదాలున్న ఈ పరిశోధక వ్యాసాన్ని కేలిఫోర్నియా, యూనివర్సిటీ, బెర్కెలీలో శిలాజాలను అధ్యయనం చేస్తున్న విద్యార్థి రాశాడు. నేను చెప్పానని అతడు అనుకుంటున్న సంగతుల్ని

ఈవ్యాసంలో అతడు విమర్శిస్తున్నాడు. ఐతే అతడు నా పుస్తకాన్ని చదివే అవకాశం మాత్రం లేదు. ఆ తర్వాత, ఈ యూనివర్సిటీ విద్యార్థి చదవకుండా వ్రాసిన పరిశీలక వ్యాసంపైన ఆధారపడి మరొక వ్యక్తి New Yorker పత్రికలో మరొక వ్యాసాన్ని రాశాడు. కనుక, ఎలాంటి ఆధారాలు లేకుండా పలువురు నా పుస్తకాన్ని గురించి విమర్శించారని చెప్పదలచాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఊ. ఐతే, వీటిల్లో కొన్నింటిని మాత్రం మనం గమనిద్దాం. నియో డార్వినిజము జీవ శాస్త్ర సమాచారపు ప్రారంభాన్ని వివరించలేదని మీరు మా పుస్తకంలో తెలిపారు. ఐతే దీన్ని వివరించే ఇతర పుస్తకాలు ఏవీ లేవా అని మనలో కొందరు ప్రశ్నిస్తున్నారు.

**డా. స్టీఫెన్ మేయర్**: చూడండి. నియో డార్వినిజముకు మించిన ఇతర జీవ పరిణామ సిద్ధాంతాలు కూడా ఉన్నాయి. ఐతే నేను వ్రాసిన పుస్తకంలో 15వ అధ్యాయం, 16వ అధ్యాయాలలో సాధారణంగా ఈ ఇతర జీవ పరిణామ సిద్ధాంతాలు నియో డార్విను సిద్ధాంతం కన్నా మెరుగైనవని ఐతే అవి కూడా సమాచారపు ప్రారంభాన్ని తెలిజేయలేకున్నాయని రాశాను. ఉదాహరణకు, సహజ జన్యువుల ఇంజనీరింగు అనే, కొత జీవపరిణామ సిద్ధాంతం ఉన్నది. చికాగో యూనివర్సిటీలో కణాల విషయంలో ప్రఖ్యాత జీవ శాస్త్రజ్ఞుడు James Shapiro ఈఅంశాన్ని గురించి తెలిపాడు, ఇతడి నైపుణ్యాన్ని నేనెంతగానో గౌరవిస్తున్నాను. జీవశాస్త్ర మార్పులకు డార్విను మద్దతు దారులు ఆధారపడుతున్న అంశాలు నిజానికి అప్పుటికప్పుడు కలిగేవికావని James Shapiro తెలియజేశాడు. ఐతే Algorithmic అనే నియంత్రణ క్రింద ఉన్నాయని అతడు తెలిపాడు. వాతావరణంలో వచ్చే వివిధ రకాల ఒత్తిడులకు తగినట్టు స్పందించే గుణం దానికి తగినట్లుగా మారే గుణం, జీవులలో ముందుగానే సిద్ధపరచబడి ఉన్నది. ఇది నిజంగా అద్భుతమైన అంశం. వివిధ రకాల వాతావరణ

సంబంధిత సవాళ్లకు స్పందనగా ఈ విధమైన మార్పులు కలుగుతున్నాయనే విషయాన్ని అతడు ఎంతో అద్భుతంగా మనకు వివరించాడు. ఐతే, మొదటనే ఇదంతా ఎలా Program చేయబడిందనే ప్రశ్నకు మాత్రం Shapiro సరియైన జవాబివ్వకుండా వదిలి వేశాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఐతే, ఇది ఎక్కడనుండి వచ్చింది?

**డా. స్టీఫెన్ మేయర్:** అది ఎక్కడనుండి వచ్చిందా? ఇదికూడా, మరల, సమాచారానికి సంబందించిన ప్రశ్నయే. కనుక, నాపుస్తకంలో చివరి అధ్యాయాలలో, జీవ పరిణామ సిద్ధాంతంలో కొత్త నమూనాలు ఉన్నాయనే సంగతిని తెలియ జేశాను. ఇది నియో డార్వినిజం మృతం అనేనా వాదనకు బలాన్ని సమకూర్చుతుంది. ప్రమాణ సహిత పాఠ్యపుస్తక సిద్ధాంతాన్ని ప్రముఖ జీవపరిణామ శాస్త్రజ్ఞులు ఇప్పుడు ఎంతమాత్రం అంగీకరించడం లేదు. జీవుల ప్రాఆరంభాన్ని, సమాచారాన్ని తెలిపేందుకు కొత్త సిద్ధాంతాలను కనుగొనడానికి వీరు ప్రయత్నిస్తున్నారు. ఐతే, ఈ కొత్త సిద్ధాంతాలు ఇక్కడి ప్రశ్నకు సరియైన సమాధానాన్నివ్వడం లేదని నేను వివరించాను. జీవ శాస్త్రపు సమాచారపు ప్రారంభాన్ని గురించిన ప్రశ్న. ఒకవేళ జావాబు చెప్పినా, వివరణలేని మొదటి సమాచారమే దీనికి తాగినా జవాబు అని తలచారు కనుక ఈ ప్రశ్నకు జవాబు చెప్పకుండా అలాగే వదిలివేశారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఊ. ప్రారంభంలోను, చివరిలను కూడా వారికి పెద్ద అడ్డుగోడ ఎదురైయ్యింది. సమాచారాన్నెలా పొందాలో వారికి తెలియదు. ఒక సారి సమాచారం దొరికిందంటే దాన్నిక మార్చడం ఏమాత్రం కుదరదు.

**డా. స్టీఫెన్ మేయర్**: ఔను. ఇది నిజమని మేము కనుగొన్నాము. మునుపు ఒకే ఎపిసోడులో, అభివృద్ధి చెందుతున్న జన్యువుల నియంత్రణ వ్యవస్థలోని సమస్యలను గురించి చర్చించుకున్నాం - సమాచారంతో నిండిన ఈ జన్యువుల వ్యవస్థ, జ్నతువులను, జంతువుల శరీర ప్రణాళికలను నిర్మించడానికి చాలా ముఖ్యమని తెలుసుకున్నాం. ఐతే, ఈ Net Work లకు మనం తొందర కలిగిస్తే, వాటి అభివృద్ధి పూర్తిగా ఆగిపోయే ప్రమాద మున్నది కనుక ...

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మీ పుస్తకాన్ని విమర్శించినా కొందరు శాస్త్రజ్ఞులను గురించి మనం చెప్పుకున్నాం. ఐతే ఒక శిలాజ శాస్త్రజ్ఞుడు ఈ విషయంలో, ఒక సూచనను, ఒక పరిష్కారాన్ని, ఒక సిద్ధాంతాన్ని తెలియ జేశాడు.

**డా. స్టీఫెన్ మేయర్**: ముఖ్యంగా జంతువుల్ని నిర్మించడానికి కావాల్సిన సమాచారానికి సంబంధించిన విషయాల్ని ఈ పుస్తకం చర్చిస్తున్నది. తర్వాత చివరిగా, సెప్టెంబరు 2013లో ఈ పుస్తకం ప్రచురించబడినప్పుడు, ఈ ముఖ్యమైన సమస్యను గురించి వివరిస్తూ ఒక విమర్శకుడు తన అభిప్రాయాలను తెలిపాడు. అమెరికాలో అన్నిటికంటే పెద్దదైన సైన్సు జర్నల్, Science లో ఈ విమర్శకుడు ఆ వ్యాసాన్ని ప్రచురించాడు. దానిని Charles Marshall వ్రాశాడు. అతడు Univarsity of California, Berkeley లో సుప్రసిద్ధ జీవ పరిణామ శాస్త్రజ్ఞుడు, జంతు శిలాజాల శాస్త్రజ్ఞుడు. మార్షల్ అభిప్రాయం విమర్శనాత్మకంగా ఉన్నా ఎంతో మర్యాదకరంగా ఉన్నదనిపించింది. ముఖ్యంగా ఇది మర్యాదకరంగా ఉండటం నామనసుకు నెమ్మది నిచ్చింది. పుస్తకంలోని ప్రధాన సమస్యను గురించి అతడు చర్చించాడు. అతడు, "ఇదిగో చూడండి, కొత్త శరీర ప్రణాళికల పరంభానికి అధిక మోతాదులో జన్యు సంబంధిత సమాచారం అవసరమనే వాదంపై Meyer సిద్ధాంతం

ఆధారపడింది. నిజానికి మన ప్రస్తుత అవగాహన ఇది కాదు. Morphogenesis [అనగా శరీర ప్రణాళిక నిర్మాణం] గురించిన మన ప్రస్తుత అవగాహన, జంతువుల కొత్ వర్గీకరణ, కొత్త జన్యువుల వలన కలుగ లేదుగాని మొదటినుంచి ఉన్న జన్యువుల నియంత్రించే Net Work ల ద్వారానే ఇది ఏర్పడుతుందని Charles Marshall తెలియ జేశాడు".

**డా. స్టీఫెన్ మేయర్**: చూడండి, ఇది నిజంగా ఆసక్తిని కలిగించే మాట. ఎందుకంటే, సమాచారపు ప్రారంభాన్ని వివరిస్తూ జ్ఞానయుక్తమైన రూపకల్పన అవసరమని నేను చెబుతున్న వాదం తప్పు అని అతడు ఇక్కడ అంటున్నాడు. ఐతే సమాచారపు ప్రారంభాన్ని అతడు వివరించడం లేదు. సమాచారానికి ఆధారం. మొదటినుంచి ఉన్న పరిస్థితులేనన్నాడు.

మొదటి అంశం, జన్యువులను నియంత్రించే వ్యవస్థ ఉన్నదని అతడు తలపోశాడు. ఇవన్ని ఒక దానితో ఒకటి కలిసి పనిచేసే జన్యువులని మనం మునుపటి కార్యక్రమంలో చూశాము. చూడండీ, ఈ జన్యువులన్నిటిలో జన్యుసంబంధిత సమాచారమున్నది. అంతేకాక, జన్యువుల్ని నియంత్రించే ఈ వ్యవస్థ, మొదటినుండి ఉన్న జన్యువులపై తమ ప్రభావాన్ని చూపి కొన్నిటిని ఆపివేస్తుంటుంది, కొన్నిటిని ఉత్తేజపరుస్తుంటుంది. కనుక మొదట్నుంచి ఉన్న జన్యువుల్ని నియంత్రించే వ్యవస్థను తిరగరాయాలంటే కోడ్ లో మార్పులు, మరింత సమాచారపు మార్పులు అవసరమౌతాయి. ఈ మూడు విషయాలలోను, సమాచారముక్కడినుంచి వచ్చిందో Marshall చెప్పలేదు. ఊరికే ఊహించి చెప్పాడు.

కనుక అతడు నా వాదాన్ని వ్యతిరేకించడం లేదని గ్రహించడానికి మీకు Ph.D. ఉండాల్సిన పనిలేదు. దానికి బదులుగా ఒక ప్రశ్నను అడిగాడు. సమాచారపు ప్రారంభపు సమస్యను అతడు కొంచం వెనక్కి నెట్టి,

జంతువులు ఎలా అభివృద్ధి చెందయో తెలిపే సమాచారం మొదటి నుండే ఉన్నాడని అతడు ఇక్కడ తెలుపుతున్నాడు.

దీనంతటికీ పైగా, జీవ పరిణామ వ్యవస్థ మార్పు చెంది, జన్యువుల్ని నియంత్రించే Net Work ను మార్చివేయగలదని కూడా అతడు స్పందిస్తున్నాడు. మనం గతంలో ఓకే ఎపిసోడులో చర్చించుకున్న విధంగా, ఈ జన్యువుల వ్యవస్థను మనం కదిలించివేసి, జ్నతువులు చక్కగా, తగిన విధంగా అభివృద్ధి చెందుతాయని ఆశిస్తే అలాంటిది ఎన్నటికీ జరగదు. దానికి బదులుగా, ఈ జన్యువుల Net Work ను మీరు మార్చివేస్తే. అవి తప్పక చనిపోతాయి. కనుక, పరిశోధనల ద్వారా మనకు తెలిసిన దానిని బట్టి ఈ విధమైన సూచన చెయ్యడం కూడా మంచిది కాదు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఊ. పలువురు శాస్త్రవేత్తలు ఈ పుస్తకాన్ని గురించి ఇది చాలా బాగున్నదని, మంచిపుస్తకమని వ్రాసిన సంగతిని కూడా నేను చెప్పాలి. ఇటీవల, జర్మనీలోని Max Planek Institute లోని ఒక ప్రొఫెసరు గత నలభై సంవత్సరాలలో, ఇంత నవీనంగా, కచ్చితంగా, అందరికీ అర్ధమయ్యేలా వ్రాయబడిన సైన్సు పుస్తకాన్ని నేను చదవలేదని చెప్పాడు. మరి, దీనిని గురించి మీరేమంటారు?

**డా. స్టీఫెన్ మేయర్**: చూడండి. ఈ పుస్తకాన్ని ఆమోదిస్తూ వచ్చిన ఉత్తరాలను చెడివి మేము ఎంతగానో సంతోషించాము. జన్యువుల్ని గురించి బోధించే Harward ప్రొఫసరొకాయన సుప్రసిద్ధ కేంబ్రియను శిలాజ శాస్త్రజ్ఞుడు. కేంబ్రియను విస్ఫోటనం గురించి కొలంబియా యూనివర్సిటీ ప్రెస్ మూలంగా ఒక పుస్తకాన్ని ప్రచురించాడు. ఈ ప్రొఫెసరు Lonning జర్మనీలో Max Planek Institute లో ఉన్నాడు. ఔను నాకు మద్దతుదారులతో పాటు విమర్శకులున్నారు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఊ. పత్రికలలో, మనం తరచుగా చదువుతున్న ఇతర ఆక్షేపణలను గురించికూడా మరికొంచం చర్చించుకుందాం. జ్ఞానయుక్తమైన రూపకల్పన సైన్సు కాదని వారు చెబుతున్నారు.

**డా. స్టీఫెన్ మేయర్:** ఇది నిజంగా ఆసక్తికరమైన ఆరోపణ. ఎందుకంటే ఒక ఆలోచన వాస్తవమా కాదా అనే దాన్ని తెలుసుకోడానికే మనం ప్రయత్నిస్తున్నాం. దాన్నెలా వర్గీకరించాలో జ్ఞానయుక్తమైన రూపకల్పన పాత్ర ఉన్నదనేందుకు బలమైన సాక్ష్యమున్నదని మనం చెప్పినట్లైతే, మరొకరు వచ్చి ఇది సైన్సు కాదని చెప్పే అవకాశమున్నది. ఇది నిజంగా విచిత్రమైన స్పందన. ఆ మరొకరు, లేదు అది నిజంకాదు. సాక్ష్యాధారం మరొక వైపుకు చూపిస్తున్నదని చెప్పాలి.

ఐతే, ఈ సాక్ష్యాధారాలు నిజంకాదని చెబుతున్న వారిని ఎదిరించకుండా కొందరు ప్రజలు అది సైన్సు కాదని చెబుతున్నారు. అదొకమతం, లేక అదొక ఫిలాసఫీ, వేదాంతం, అది నకిలీ సైన్సు, లేక మరొకటి అంటున్నారు. కనుక, ఈ ఆక్షేపణ గురించి మొదటిగా ఏమంటున్నానంటే, ఇది మన అంశమే కాదు. ఈ సిద్ధాంతం నిజమా, కాదా అనేదే మనం చర్చించవలసిన అంశం.

సరే, జ్ఞానయుక్తమైన రూపకల్పన సిద్ధాంతాన్ని సైన్సు సిద్ధాంతంగా పరిగణించడానికి ఒక చక్కని కారణమున్నదని నేను చెబుతున్నాను. గత ఎపిసోడులో మనం దీన్ని గురించి చర్చించినట్లుగా, నేను జ్ఞానయుక్తమైన రూపకల్పనను సమర్థిస్తూ ఉండగా, Charles Darwin 'Origin అఫ్ Species'లో వాడిన అదేరకం సైన్సు పరమైన సిద్ధాంతాలను, పద్ధతిని నేను దీనిలోని వాడను. కనుక, జ్ఞానయుక్తమైన రూపకల్పన సిద్ధాంత సైన్సుకు వ్యతిరేకమని మీరు చెబితే, డార్విను చరితాత్మక సైన్సు విధానాన్ని ఉపయోగించి ఇదే సత్యమని చెప్పిన సహజ ఎంపికకు చెందిన జీవ పరిణామ సిద్ధాంతం కూడా సైన్సుకు వ్యతిరేకంగా ఉన్నదని

చెప్పాలి. కనుక, ఇది సైన్సుకు వ్యతిరేకమైనదని వర్గీకరణ చేయాలంటే కుదరదనుకుంటున్నాను. ఐతే గతంలో పలువురు ఇలాగే చెప్పారు. జ్ఞానయుక్తమైన రూపకల్పన నిజమా. కాదా అనేదే తేల్చడమే, ఇక్కడ సమస్య. ఇది నిజమైనదని చెబుతూ వివరణ నిచ్చి వాదించి గెలవడానికి మనకు అనేక సాక్ష్యాధారాలు ఉన్నాయని నేను చెప్పగలను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఊ గతవారం కార్యక్రమం చూడని వారికి Darwin సహాయకుడు Charles Lyell ఏమన్నాడనే సంగతిని కూడా చెప్పండి. ఇది చారిత్రాత్మక సైన్సు సిద్ధాంతంగా ఎలాగయ్యింది?

**డా. స్టీఫెన్ మేయర్:** ఊ చూడండి. జ్ఞానయుక్తమైన రూపకల్పనకు సంబంధించిన సిద్ధాంతం, Darwin సిద్ధాంతం, లేక జీవ పరిణామ సిద్ధాంతాలు, ఇవి రెండూ ఒకే ప్రశ్నకు జవాబు చెబుతున్నాయి. జీవుల చరిత్రలో ఈ సంక్లిష్టమైన జంతువులు దీనివలన ఈ లోకంలోకి రాగలిగాయి? ఈ రెండు రకాలు ...

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : పూర్వకాలంలో-

**డా. స్టీఫెన్ మేయర్:** పూర్వకాలంలో, వేలసంవత్సరాల క్రితం. కనుక పూర్వకాలంలో జరిగిన సంఘటనలను గురించి యాదాలాపంగా చెప్పే సిద్ధాంతాలు కూడా ఉన్నాయి. జ్ఞానయుక్తమైన రూపకల్పన, జ్ఞానయుక్తమైన రూపకల్పన సిద్ధాంతం ఈ రకమైన జంతువుల నిర్మాణానికి, కావాల్సిన సమాచారపు ప్రారంభంలో. ఒక జ్ఞానయుక్తమైన కారణం ఒక ముఖ్యమైన పాత్రను పోషించిందని గట్టిగా చెబుతున్నది, లేక సూచిస్తున్నది. నియో డార్వినిజంతో పాటు ఇతర జీవ పరిణామ సిద్ధాంతాలు దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ సిద్ధాంతాలన్ని నిర్దేశకత్వం లేని విధానం - మనం చూస్తున్న, గత చరిత్రలో నుండి వస్తున్న రూపాన్ని, సమాచారాన్ని ఉత్పత్తి చేస్తున్నదని మనకు చెబుతున్నాయి. ఇవి ఒకే అంశాన్ని గురించి

పోటీ పడుతున్న రెండు వేర్వేరు వివరణలు ఒకటి సైన్సు వివరణ కాదు, మరొకటి మాత పరం, లేక ఒకటి వేదాంతం, మరొకటి నకిలీ సైన్సు; లేక అటువంటిదే మరొకటి. ఇవి రెండూ వేర్వేరు రకాలైన అంశాలు కావు. ఇవి ఒకే ప్రశ్నకు ఇవ్వబడిన రెండు వేర్వేరు జవాబులు. కనుక ఒకటి సైన్సు పరమైతే, మరొకటి కూడా సైన్సు పరమే. ఐతే, అది పోటీ పరంగా సైన్సు వివరణనిస్తుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఊ. ఇది ప్రజలందరు తప్పకుండా అర్థం చేసుకోవలసిన ముఖ్యమైన అంశమని తలుస్తున్నాను. జ్ఞానయుక్తమైన రూపకల్పన పరీకాశించదగిన సిద్ధాంతం కాదనే అంశానికి వెళదాం. ఈ సంగతి నిజం కాదని నేను తలుస్తున్నాను. ఎందుకంటే, మనం దీన్ని అన్నిరకాలుగా పరీక్షిస్తున్నాం.

**డా. స్టీఫెస్ మేయర్**: ఔను. అది నిజం. జ్ఞానయుక్తమైన రూపకల్పన సైన్సు కాదని ప్రజలు చెప్పడానికి కారణంగా దాన్ని వారు పరీకాశించలేమంటున్నారు ఐతే. దీనిని పరీక్షించే విషయంలో వారి అభిప్రాయాన్ని మనం అంగీకరించలేము. ప్రయోగశాలలో, Laboratory పరిస్థితులలో మాత్రమే. దీనిని పరిశీలించాలని వారు చెబుతున్నారు. ఐతే చారిత్రాత్మక సైన్సు సిద్ధాంతాలు అల్ప ఆధారాలతో రూపొందించ బడిన పద్ధతులతో ఈ అంశంలో పరీక్షలను నిర్వహిస్తుంటారు. శాస్త్రవేత్తలు ఈ పరిస్థితికి చాలా కాలం క్రితమే సరిపోతుందనిపించే రకరకాల వివరాలను తెలుపుతుంటారు. ఇప్పుడు, ప్రస్తుతకాలంలో కారణం మరియు ఫలితాల సిద్ధాంతాన్ని దృష్టిలో ఉంచుకుని అల్పాధారాల సిద్ధాంతాన్ని వారు పరిశీలిస్తున్నారు.

ఒక సిద్ధాంతంగా జ్ఞానయుక్తమైన రూపకల్పన చేస్తున్న పని ఇదే. సమాచారాన్ని యూథపత్తి చేస్తున్న జ్ఞాయుక్తమైన ఏజెంటును అది, పురాతన కాలంలో సమాచారం ప్రారంభమవడానికి ముఖ్యమైన కారణంగా ప్రతిపాదిస్తుంది. ఆ తర్వాత ఆ ఆలోచనను మనకు తెలిసిన కారణం మరియు ఫలితాల సిద్ధాంతంతో పోల్చి

చూసి మన ప్రస్తుత అనుభవంలో సమాచార ప్రారంభానికి ఒకే ఒక కారణమున్నదని చూపుతుంది. ఆకారణం పేరు జ్ఞానం కనుక జ్ఞానయుక్తమైన రూపకల్పన, యాదాలాపపు అంగీకారపు పరీక్షలో విజయం సాధిస్తుంది. మనకు కావాల్సిన ఫలితాన్ని ఉత్పత్తి చేసే కారణాన్ని అది ప్రతిపాదిస్తుంది.

చారిత్రాత్మక సైన్సు సిద్ధాంతాలను పరిశీలించే ఇతర విధానాలు కూడా అనేక మున్నాయి. నిజానికి, ఇందులో మూడు వేర్వేరు పరీక్షలున్నాయని నేను నా పుస్తకంలో చూపించాను. ఈ మూడు విధానాలలోను జ్ఞానయుక్తమైన రూపకల్పనను పరీక్షించి గలము, కనుక ఇది పరీక్షకు అర్హత కలిగి ఉన్నది. కనుక దీనిని సైన్సు సిద్ధాంతంగా పరిగణించడానికి తగినన్ని కారణాలు ఉన్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : సరే, ముఖ్యమైన అంశమేమిటనగా జ్ఞానయుక్తమైన రూపకల్పన సైన్సులా నటిస్తున్న మతమని కొందరంటున్నారు.

**డా. స్టీఫెస్ మేయర్**: నిజమే జ్ఞానయుక్తమైన రూపకల్పన సైన్సు కాదనీ, అది ఒక మతమనే ఈ ఆలోచన, జ్ఞానయుక్తమైన రూపకల్పన సిద్ధాంతం యుక్కా ఆధారాలనే అయోమయంలో పడవేస్తున్నాడను కుంటాను. జ్ఞానయుక్తమైన రూపకల్పన సిద్ధాంతానికి ఆధారం, మన కంటికెదురుగా ఇప్పుడు కనిపిస్తున్న సైన్సు పరమైన సాక్ష్యం, శిలాజాల రికార్డులలో ప్రధాన వర్గాల జంతువులు తటాలున ఒక్కసారిగా కనపడటం. DNA అణువులలో Digital సమాచారం భద్రపరచబడి ఉన్నదనే సాక్ష్యం; నా పుస్తకాలలో నేను తెలియ జేసినా ఇతర వర్గాలకు చెందిన సాక్ష్యాలు, కనుక ఈ సిద్ధాంతానికి ఆధారం సుస్పష్టం. ఇది సహజ ప్రపంచపు సాక్ష్యాధారం. అంతేకాక, అందరూ చేస్తున్నట్లుగా సైన్సు పద్ధతులను వాడుకునే విధానం - ఈ విధానాన్నే డార్విను కూడా వాడాడు.

కనుక ఈ సిద్ధాంతం, అందరూ ఉపయోగించే సైన్సు పరమైన అవగాహనపై ఆధారపడింది; సహజ ప్రపంచంలోని అనుభవ సాక్షయంపై ఆధార పడింది. కనుక దీనికి సైన్సు పునాది ఉన్నది. ఇది ప్రపంచాభిప్రాయాన్ని కలిగి ఉండవచ్చు. వేదాంత పరం, మాత పరమైన సూచనలుండవచ్చు. ఐతే డార్విను సిద్ధాంతంలో కూడా ఇవి ఉన్నాయి. డార్విను సిద్ధాంతంలోని అనేక సూచనలు ప్రపంచాభి ప్రాయానికి మద్దతునిస్తున్నాయని, చార్లెస్ డార్విను వాదాన్ని అంగీకరించే పలువురు చుబుతున్నారు.

జ్ఞానయుక్తమైన రూపకల్పన సిద్ధాంతంలో కూడా ప్రజాభిప్రాయం ఉండవచ్చు, లేదా వేదాంత పరం లేక మాత పరమైన సూచనలు కూడా ఉండవచ్చు.  జీవుల చరిత్రలో రూపకల్పన జ్ఞానం గురించిన సాక్ష్యాలను మనం చూసినట్లైతే, భక్తిపరంగా మతాలు చెప్పేదానికి ఇది అనుగుణ్యంగా ఉంటుంది. మనచుట్టూ మనం చూస్తున్న జీవరాసులను ఏదో ఒక శక్తి నిర్మించిందని, వాటిని సృష్టించిన ఆశక్తియే దేవుడని మతాన్ని అనుసరించే వారందరూ గట్టిగా చెబుతున్నారు. కనుక, జ్ఞానయుక్తమైన రూపకల్పన సిద్ధాంతం దేవుడున్నాడనే అంశాన్ని నిరూపించారు గాని, దేవుడున్నాడని చెప్పే ఆస్తికులు, ఔను, రూపకల్పన చేసే మనసే దేవుడు అంటున్నవాదాన్ని ఇది బలపరుస్తున్నది. కనుక, జ్ఞానయుక్తమైన రూపకల్పన సిద్ధాంతం, దేవుడున్నాడనే మాటకు అనుగుణ్యంగా యూదులు, క్రైస్తవులు, ఇతర మతాలవారు కూడా ఈ అభిప్రాయాన్ని అంగీకరిస్తారు. కనుక, ఈ సిద్ధాంతం మతంపైన ఆధారపడినదనుకోకూడదు. కానీ మాత సంబంధ నమ్మకాలతో దీనికి సత్సంబంధాలు ఉన్నాయి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఊ. కేంబ్రియను యూనివర్సిటీ ద్వారంపైన వ్రాయబడిన వచ్చన్నాన్ని గురించి చెప్పండి, కీర్తన 111.

**డా. స్టీఫెన్ మేయర్**: , జ్ఞానయుక్తమైన రూపకల్పన గురించి నేను చేసిన ప్రసంగాలలో దీనిని వివరించాను. జ్ఞానయుకతమైన రూపకల్పన, సైన్సు పరమైన సాక్ష్యం మీదను, సైన్సు పరంగా చేసే వాదంపైనను ఆధారపడుతుంది. ఐతే క్రైస్తవ విశ్వాసం పట్ల స్నేహ భావంతో ఉన్నది. నేను కూడా యేసు క్రీస్తును విశ్వసిస్తున్నాను. నేను క్రైస్తవుడను. నేను కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో Ph. D. చేస్తున్న కాలంలో, అక్కడ Cavendish Laboratory తలుపుపైన 19 వ శతాబ్దపు ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు James Clerk Maxwell, వ్రాసి అతికించిన ఒక బైబిలు వచనం నన్నెంతగానో ప్రభావితం చేసింది. సైన్సు చరిత్రలోని ముగ్గురు ఉత్తమ ప్రకృతి శాస్త్రజ్ఞులలో అతడు కూడా ఒకడని నా నమ్మకం. భక్తిపరుడైన క్రైస్తవుడు Maxwell, సైన్సుకు సంబంధించిన ఈ వచనాన్ని విద్యార్థులందరు చదవాలని ఆశించాడు. Cavendish Laboratory తలుపుపై అతడు వ్రాసిన వచనం అందరిని ప్రభావితం చేయగలదని ఆశించాడు. అది కీర్తనలు 111 లో ఉన్నది. "యెహోవా క్రియలు గొప్పవి. వాటియందు ఇష్టముగలవారందరు వాటిని విచారించుదురు" అనే వచనం. దీనితోటి ప్రభావితుడై అతడు సైన్సును అధ్యయనం చేశాడు. మనం చూస్తున్న ఈ ప్రపంచాన్ని దేవుడే సృష్టించాడని తాడు విశ్వసించాడు. దేవుడు గొప్ప జ్ఞాని యైన సృష్టికర్త గనుక, మనుషులకు అర్థమయ్యే విధంగా ఈలోకాన్ని సృష్టించాడు. ఈ సృష్టిలోకి తాను చొప్పించిన రూపకల్పనను, హేతువును మనం అర్థం చేసుకునేలా మనుషులకు ఆయన జ్ఞానాన్ని ఇచ్చాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఊ. "ఆయన తన ఆశ్చర్యకార్యములకు జ్ఞాపకార్థ సూచనను నియమించి యున్నాడు" ఆ మాటకు అర్థం ఏమిటి?

**డా. స్టీఫెస్ మేయర్**: చూడండి. నా పుస్తకంలో ఆటోగ్రాఫ్ చేయమని ఎవరైనా అడిగితే, కీర్తనలు 111:4 ను రాసి సంతకం చేస్తాను. తన ఆశ్చర్య కార్యాలను గుర్తుచేసుకునేలా చేశాడు. క్రీస్తును విశ్వసించిన వ్యక్తిగా, ఇది నన్నెంతో ప్రోత్సహిస్తున్నది. ఎందుకంటే, ఈ పురాతన శిలాజాలు ఇంతకాలం భద్రపర్చబడి ఉండటాన్ని గమనిస్తే, DNA అణువులను మనం పరిశీలిస్తే, ఈ జగత్తు ప్రారంభమైన కాలంనుండి. నేపథ్యంలో పెల్లుబికి వస్తున్న ఆస్నవాయువులను మనం గమనిస్తే, మనచుట్టూ ఉన్న ఈ మహాద్భుత ప్రపంచాన్ని సృష్టించిన మహా శిల్పిని గురించి మనం ఊహించుకోగలము. దేవుని సృష్టిలో ఉన్న ఈసూచనలను మనం గుర్తించిన తరువాత ఈ మహాద్భుత జగత్తు మనకు అధికమైన ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. దేవుడు తన ఆశ్చర్య కార్యములను మనం మరచిపోకుండా ఉండేలా చేస్తున్నాడని ఈ వచనంలో కీర్తనా కారుడు చెప్పడం నిజంగా ఆసక్తికరం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఇది చక్కని వచనము, స్కూలులో, గ్రాడ్యుయేషస్ స్కూలులో చదువుతున్న వారికి, Ph. D. చేస్తున్న వారికి మీరు ఇప్పుడు ప్రోత్సాహక వచనాలు చెప్పాలి. ఒక వైపున జీవ పరిణామ సిద్ధాంతం వారి విశ్వాసంపైన పెద్ద భారాన్ని మోపుతున్నది, ఇప్పుడేమో ఈ విద్యార్థులు ఇలాంటి బైబిలు వచనాలను వింటున్నారు. మీరు కూడా ఇలాంటి సమస్యలతో శ్రమపడి ఉంటారు. ఈ సాక్ష్యాధారాలన్ని వారినెక్కడికి నడిపిస్తాయనే విషయంలో వీరందరిని మీరు ఎలాంటి ప్రోత్సహాన్ని అందివ్వబోతున్నారు?.

**డా. స్టీఫెస్ మేయర్**: చూడండి, నేను పలుమార్లు యువ సైన్టిస్టులతోను; గ్రాడ్యుయేట్ విద్యార్థుల తోను, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్ధులతోను అనేక అంశాల్ని చర్చిస్తుంటాను. వారు Darwin సిద్ధాంతాన్ని నమ్మక పోయినట్లయితే, వారు మతాన్ని నమ్ముతున్నట్లైతే, వారు యూదులుగా, క్రైస్తవులుగా లేక ఏదో ఒక

మతస్థులుగా ఉన్నట్లయితే, తమ సైన్సు తరగతికి తాము తగిన వారమని వారు తలుస్తుంటారు పలువురు ప్రొఫెసర్లు సహజమైన లేక లోక సంబంధమైన అభిప్రాయాలతో ఉంటారు. ఇలాంటి ప్రపంచాభిప్రాయానికి సైన్సు మద్దతునిస్తున్నదని నమ్ముతూ ఆ సంగతిని బాహాటంగా విద్యార్థులకు చెబుతుంటారు. వారిలో కొందరు నాస్తికులుగా ఉన్నారు. Richard Dawkins చెప్పినట్లుగా సైన్సు నాస్తిక వాదాన్ని పూర్తిగా అర్థం చేసుకుని దానినే సమర్థిస్తున్నది ఈ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. కనుక దేవుడు ఉన్నాడనే వాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించే ప్రొఫెసర్లు ఉన్న తరగతులలోని  విద్యార్థులు ఈ ప్రొఫెసర్ల బోధలను విని ఎంతగానో భయపడుతూ తాము సరిగా దీన్ని అర్థం చేసుకోలేక పోయామనుకుంటారు.

మీకు ఇలాంటి పెద్ద ప్రశ్నలపై ఆసక్తి ఉంటె, ముఖ్యంగా మీరు దేవుని విశ్వసిస్తున్నట్లైతే, సైన్సు పరమైన అంశాలను జాగ్రత్తగా పరిశీలించడానికి ఇది చాలా మంచి సమయం. ఎందుకంటే మనము జీవ శాస్త్రంలోనే కాక భౌతిక శాస్త్రంలోనూ, విశ్వాన్ని గురించిన శాస్త్రంలోను రూపకల్పన గురించిన సాక్ష్యాల్ని చూస్తున్నాము. తరచుగా దీనికి వ్యతిరేకమైన అంశాలు లభిస్తుంటాయి. చూడండి, సైన్సును సమర్థించే ప్రజలు, సైన్సు నూతన నాస్తిక వాదానికి మద్దతు నిస్తున్నదని చెబుతారు. సైన్సు దేవునిపైని నమ్మకం వ్యర్థమని చెబుతున్న దంటారు. ఐతే, మనం సాక్ష్యాధారాలను గమనిస్తే జ్ఞానయుక్తమైన రూపకల్పన తప్పక జవాబిస్తుందను కుంటున్నాను.  ఐతే, ఈ సాక్ష్యాధారాలన్ని కేవలం ఒక రూపశిల్పిని మాత్రమే చూపిస్తున్నాయని నేను తలంచడం లేదు. దానికి బదులుగా జీవశాస్త్రంలో ఈ సాక్ష్యాలనాధారంగా తీసుకుని ఒక బలమైన వాదాన్ని రూపొందించగలం. అంతేకాక, భౌతిక శాస్త్రంలోనూ, జగత్తులోను, యూదులు, క్రైస్తవులు అదికాలంనుండి దేవునికి ఆపాదింస్తున్న అవే లక్షణాలు ఈ రూపశిల్పిలో ఎంతో స్పష్టంగా కనబడుతున్నాయి.

జీవుల చరిత్రపై తన ప్రభావాన్ని చూపిన జ్ఞానయుక్తమైన రూపకల్పనను మనం జీవశాస్త్రంలో స్పష్టంగా చూడగలుగుతున్నాము. ప్రకృతి శాస్త్రంలో ఎంతో చక్కగా సిద్ధపరచబడిన సాక్ష్యాధారాలను చూడగలము - జగత్తు ప్రారంభమైన కాలంనుండి వచ్చిన రూపకల్పనకు సాక్ష్యం ఇది. Cosmologyలో కూడా ఈ సృష్టి ప్రారంభమైన సాక్ష్యాధారాలు స్పష్టంగా కనబడుతున్నాయి. ఆకాశ విశాలాన్ని, కాలాన్ని, శక్తిని, పదార్థాన్ని మించిన ఒక సర్వోన్నతమైన శక్తిని, ఈ జగత్తులోని సమస్తమూ మనకు చూపిస్తున్నట్లుగా ఉన్నది. కనుక మనం ఈ అంశాలన్నిటిని కలిపి చూస్తే దేవుడున్నాడనే బలమైన సాక్ష్యం కనిపిస్తున్నది. కనుక మనం ఈ అంశాన్ని గురించి మునుపటి కార్యక్రమాలలో వివరంగా మాట్లాడుకున్నాము. ఈ సంగతులన్నిటి గురించి లోతుగా చర్చించుకున్నాము.

కనుక, సైన్సును మనం సరిగా అర్థం చేసుకుంటే అది విశ్వాసపు పునాదిని బలహీన పరచదు గాని, విశ్వాసాన్ని సాక్ష్యాలతో మరింత బలపరుస్తుంది. హేతువాద పరంగా సాక్ష్యాధారాల్ని సమకూర్చలేక పోయినా దేవుడు ఉన్నాడనేందుకు బలమైన సాక్ష్యాన్ని అందజేస్తున్నదనుకుంటున్నాను. కనుక దేవుని విశ్వసించే వ్యక్తిగా మారడానికి, సహజ ప్రపంచంలో ఆసక్తిని పెంచుకోడానికి ఇది అనుకూల సమయం.

కనుక సైన్సును లోతుగా పరిశీలించి ఈ వాదంలో అవతలివైపున ఏమున్నదో చూడమని విద్యార్థులను కోరుతున్నాను. చూడండీ, నేటి మన విశ్వ విద్యాలయాలలో ఉన్న ప్రొఫెసర్లలో ఎక్కువమంది ఇహలోక సంబంధంగా లేక శారీరక సంబంధంగా మాత్రమే ఆలోచిస్తూ బోధిస్తున్నారు. ఐతే వీరిలో పలువురు మంచి శాస్త్రవేత్తలు వేదాంతులు, ఈ రకమైన ప్రశ్నలను మరొక పద్ధతిలో పరిశీలిస్తూ, సైన్సును, క్రైస్తవ విశ్వాసాన్ని కలుపుతూ, దేవుడే ఈ జగత్తును సృష్టించాడనే అంశాన్ని ప్రజలకు బోధించడానికి ప్రయత్నిస్తున్నారు. పరిశీలించండి ఈ ప్రశ్నలకు జవాబుల్ని వెతకడానికి ఇది అనుకూల సమయం.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** **:** ఊ. Dr. Meyer మీరు Seattle నుండి ఇంత దూరం విమానంలో ప్రయాణం చేసి వచ్చి మా స్టూడియోలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, మీరు లోతుగా అధ్యయనం చేసిన అంశాలను మాతో పంచుకున్నందుకు వందనాలు చెబుతున్నాను. మీరు వ్రాసిన పుస్తకాలు ప్రపంచ వ్యాప్తంగా పలువురు శాస్త్రవేత్తలను ఎంతగానో ప్రభావితం చేశాయి. మీరిక్కడికి వచ్చి మీ అభిప్రాయాలను మా ప్రేక్షకులతో పంచుకున్నందుకు వందనములు.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**